మున్సిపాలిటీ నుండి ఎలాంటి భవన నిర్మాణానికైనా అనుమతులు ఉంటేనే పనులు చేపట్టడం సర్వసాధారణం. కానీ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ఓ పాఠశాల భవన నిర్మాణం కోసం అసలు మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు లేవని ఆర్టిఐ ద్వారా అధికారులు వెల్లడించారు. గతంలో ఓ భవన నిర్మాణం పూర్తి చేయడమే కాక రెండవ భవనం సైతం పూర్తి చేసి మూడవ భవనాన్ని ప్రారంభించినట్లు సమాచారం. అసలు మున్సిపాలిటీ అనుమతులు లేకుండా దర్జాగా భవనాలను నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించక పోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 16 | జనవరి | 2025 ◆ పేజీలు : 4


## 1, 2 పూర్తి...

# మూడోది షురూ..

- ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం
- ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలా!
- రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసిన ఆగని పనులు?
- ఆ భవన నిర్మాణ స్థలం ప్రభుత్వ స్థలమని నిర్ధారణ!
- 609 సర్వే నెంబర్ లోనే భవన నిర్మాణం
- ఆర్టిఐ ద్వారా వెలుగులోకి వచ్చిన భవన నిర్మాణ వ్యవహారం!
- ఆ నిర్మాణ అనుమతులను తిరస్కరించిన పురపాలక అధికారులు
- ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పలువురు వేడుకోలు

2లో..




2లో..



## జనవరి 26న

# నాలుగు సంక్షేమ పథకాలు అమలు

- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలి
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలి
- ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

# 1..2 పూర్తి.... మూడోది షురూ

- ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం
- ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలా!
- రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసిన ఆగని పనులు?
- ఆ భవన నిర్మాణ స్థలం ప్రభుత్వ స్థలమని నిర్ధారణ!
- 609 సర్వే నెంబర్ లోనే భవన నిర్మాణం
- ఆర్టిఐ ద్వారా వెలుగులోకి వచ్చిన భవన నిర్మాణ వ్యవహారం!
- ఆ నిర్మాణ అనుమతులను తిరస్కరించిన పురపాలక అధికారులు
- ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పలువురు వేడుకోలు




**ఇల్లందు, జనవరి 15 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీ నుండి ఎలాంటి భవన నిర్మాణానికైనా అనుమతులు ఉంటేనే పనులు చేపట్టడం సర్వసాధారణం. కానీ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ఓ పాఠశాల భవన నిర్మాణం కోసం అసలు మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు లేవని ఆర్టిఐ ద్వారా అధికారులు వెల్లడించారు. గతంలో ఓ భవన నిర్మాణం పూర్తి చేయడమే కాక రెండవ భవనం సైతం పూర్తి చేసి మూడవ భవనాన్ని ప్రారంభించినట్లు సమాచారం. అసలు మున్సిపాలిటీ అనుమతులు లేకుండా దర్జాగా భవనాలను నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా పాఠశాల భవనం కోసం మున్సిపాలిటీ అనుమతి కోసం టీపాస్ లో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, 609 సర్వేనెంబర్ ప్రభుత్వ భూములు ఉండడం వల్ల అధికారులు ఆ దరఖాస్తును తిరస్కరించినట్లు ఆ కార్యాలయ అధికారులే పేర్కొనడం గమనార్హం. అయినా కానీ భవన నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. ఈ మధ్య కాలంలో 69 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ స్థలములో ఓ పాఠశాల భవన నిర్మాణ పనులు జరుగుతున్నట్లు రెవెన్యూ అధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ చేసి ప్రభుత్వ స్థలమని నిర్ధారించినట్టు తెలుస్తుంది. ఇదే విషయాన్ని ఆ విద్యా సంస్థ వారికి సమాచారం అందజేసి ఆ భవన నిర్మాణం చేసే స్థలానికి సంబంధించిన పత్రాలు తీసుకొని రావాలని రెవెన్యూ అధికారులు సూచించినట్లు సమాచారం. రేపు.. మాపు... రెండు రోజుల్లో వస్తాం...మా వాళ్లు లేరని కాలయాపన చేశారు తప్ప ఎలాంటి పత్రాలు చూపించలేదనేది తెలుస్తుంది. దీంతో రెవెన్యూ అధికారులు ప్రభుత్వాలు స్థలంలో భవన నిర్మాణాలు చేస్తున్నారని ఆ విద్యా సంస్థలకు నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. అంతేకాకుండా ఆ సర్వే నెంబర్ లోని మరికొందరిని సైతం రెవిన్యూ కార్యాలయానికి పిలిపించి ఆ పాఠశాల భవన నిర్మాణం జరిగే స్థలం గురించి విచారణ చేసినట్టు తెలుస్తుంది. ఇలాంటి పత్రాలు, మున్సిపల్ శాఖ అనుమతులు లేకుండానే భవన నిర్మాణాలు చేయడం ఏమిటని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో పేద, మధ్యతరగతి ప్రజలు జీవించేందుకు ఇంటి నిర్మాణాలు చేపడితే మున్సిపల్ శాఖ వారు ఆగమేఘాలపై నిర్మాణాల వద్దకు వెళ్లి ఆ పనులను నిలిపివేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మీ ఇంటి నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు లేవని ఇలా పనులు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన దాఖలాలు లేకపోలేదు. కానీ ఆ పాఠశాలలో భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకపోగా, 69 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ స్థలంలో భారీ భవన నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు కనిపించడం లేదా అనే బహిరంగ ప్రశ్నలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ శాఖ కృషి చేస్తున్నప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులు ఆ దిశగా ముందుకు సాగడం లేదనే తెలుస్తుంది. ఆ భవన నిర్మాణం జరిగేది ప్రభుత్వ స్థలమని, అది చూసుకోవాల్సింది రెవెన్యూ శాఖ అని, తమ మున్సిపల్ శాఖకు ఆదాయమే ప్రధానమని ఒకవేళ రెవెన్యూ అధికారులు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంటున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా అనధికారికంగా పాఠశాల భవనం నిర్మాణం చేపడుతున్న పనులను నిలిపివేసి, 69 సర్వేనెంబర్ లోని ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాల అమలు

- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం చేయాలి
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- జిల్లా, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలి
- ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 15 (ప్రజాజ్యోతి):**

జనవరి 26న ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల పై బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు తదితర అధికారులతో (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16(రేపటి) నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదుల పై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

**రైతు భరోసా పథకం**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏ ఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కాని భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023–24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**కొత్త రేషన్ కార్డులు**

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే ఆమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈఓ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

# అందరితో స్నేహితుడులా ఉంటా...





## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**జూలూరుపాడు, జనవరి 15 ప్రజా జ్యోతి:**

మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో ఆ పార్టీ అభిమానులు కార్యకర్తలు ఎన్టీఆర్ కాస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహాన్నిఆవిష్కరించేందుకు బుధవారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరయ్యారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నరసింహులు తో పాటు ఆ పార్టీ టీటీడీ డైరెక్టర్ నర్సిరెడ్డి హాజరైయ్యారు. విగ్రహావిష్కరణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు జాతి యొక్క గౌరవం అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన గణత ఎన్టీఆర్ దే నని అన్నారు రాజకీయ రంగాన్ని సైతం శాసించారని తెలుగు ప్రజల స్థితిగతులను అర్థం చేసుకొని వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. అలాంటి మహానుభావుని విగ్రహం ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యేకి ఎన్నికల్లో సహాయం చేశామని అందుకు తెలుగుదేశం కార్యకర్తల కష్టాలను పరిష్కరించాలని అనగా అందుకు ఎమ్మెల్యే స్పందించి తాను అందరి వాడనని ఎవరిని ఇబ్బందులు పెట్టనని స్నేహితుడిలా ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. స్థలం ఇచ్చిన దాతన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోకటి రంగారావు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు సాయిని కృష్ణార్జునరావ్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, మంగీలాల్ నాయక్, లకావత్ లచ్చు నాయక్, ఓబీసీ సెల్ నర్సింహారావు, వేల్పులనరసింహారావు, చీమలపాటి భిక్షం తదితరులు ఉన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీ

### ఉచిత గాలిపటాల పంపిణీ



**ఇల్లందు, జనవరి 15 ప్రజాజ్యోతి:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇల్లందు వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఉచిత గాలిపటాలను పంపిణి చేశారు. వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు ఉదయం 7 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో మహిళా శానిటేషన్ సిబ్బంది వేసిన ముగ్గులను పరిశీలించి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అనంతరం గోవింద్ సెంటర్, బుగ్గ వాగు బ్రిడ్జి సెంటర్, ఆమ్ బజార్, మెయిన్ రోడ్డు మీదుగా గవర్నమెంట్ హాస్పిటల్ వరకు వెళ్లి మహిళలు తమ ఇంటి ముంగిళ్ళలో వేసినటువంటి ముగ్గులను పరిశీలించి అందంగా తమ ముంగిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దిన 20 మంది మహిళలకు వివిధ రకాలైన ఆకర్షణీయమైన బహుమతులను అందించారు. అదేవిదంగా మెయిన్ రోడ్ సెంటర్ లో కటకం సెలక్షన్స్ వస్త్ర దుకాణం ముందు చిన్నారులకు ఉచితంగా గాలిపటాలు , దారాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నూతన అధ్యక్షులు బోనగిరి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, జిల్లా, మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు, వాసవి క్లబ్ సభ్యులు ఎలుగూరి నగేష్ కుమార్, పల్లెర్ల చంద్రశేఖర్, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, అనుబాబు, తాటిపల్లి సుబ్బారావు, ఎలుగూరి మధుబాబు, పుల్లూరు సతీష్ కుమార్, సైఫా రాజశేఖర్, పసుమర్తి వాసు, జొన్నల ఉపేంద్రనాథ్, గందే సురేష్, ఓరుగంటి పవన్ కుమార్, కటకం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు



**ఇల్లందు, జనవరి 15, ప్రజాజ్యోతి:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూజివీడులో జరిగిన సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య – లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, టిజిఐడిసి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఇల్లందు కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 20న చలో ఐటీడీఏ ను జయప్రదం చేయండి



**ఇల్లందు, జనవరి 15, ప్రజాజ్యోతి:**

ఈనెల 20న భద్రాచలం చలో ఐటీడీఏ ను జయప్రదం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈసాల సురేష్ కోరారు. బుధవారం ఆదివాసిల ఇలవేల్పు బొజ్జాయి గూడెంలోని సమ్మక్క సారక్కలను దర్శించుకొని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసుల కోసం కేటాయించిన చట్టాలు, రిజర్వేషన్లు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని ఆరోపించారు. గతంలో తీసుకొచ్చిన జిఓ యంఎస్ 3 ద్వారా వలస వచ్చిన కొంతమంది గిరిజనేతర కుయుక్త రాజకీయాల వలన అది భారత సుప్రీంలో రద్దు అయిపోయిందని, దాని వల్ల యావత్ ఆదివాసి జాతి ఉపాధి, ఉద్యోగాలు లేకుండా నిరుద్యోగులుగా మిగిలి పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆదివాసి ఎమ్మెల్యేలందరూ చొరవ తీసుకొని జిఓ యంఎస్ 3తో పాటుగా గిరిజన సంక్షేమ శాఖలోని మరో 29 జీఓలను కలుపుకొని ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలని, దానిలో 100 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. దీనితోపాటు ఏజెన్సీ ప్రాంతంలోని 1/70 చట్టం అమలులో ఉన్న ప్రభుత్వ అధికారులు దానిని విస్మరించడం వల్ల నేడు ఏజెన్సీ ప్రాంతంలో కోకోల్లలుగా వలసలు పుట్టుకురావడం జరుగుతుందని, ఈ ప్రాంతమంతా మైదాన ప్రాంతంగా, అభివృద్ధి చెందిన ప్రాంతంగా ప్రకటించే ప్రమాదం ఉందని, దాని వల్ల ఆదివాసీల ఉనికి మనుగడ ప్రశ్నార్థకంగా మారి అంతరించి పోయే పరిస్థితి లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర, నాయకులు ఈసాల రవి దొర, ఈసం పవన్ గొగ్గల గోవర్ధన్ కోరం సమ్మయ్య, తాటి వెంకటేశ్వర్లు, కోర్స కోటయ్య, కోరం ప్రభాకర్, కల్తి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## జవాన్, రైతన్నలకు ఘన సన్మానం



**ఇల్లందు, జనవరి 15 ప్రజాజ్యోతి:**

కనుమ పండుగ, నేషనల్ ఆర్మీడేను పురస్కరించుకొని మాజీ సైనిక ఉద్యోగిని, రైతులను ఇల్లందు వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కనుమ పండుగ, జాతీయ సైనిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక మెయిన్ రోడ్డు లోని కటకం సెలక్షన్స్ వస్త్ర దుకాణం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో రైతులు, సైనికుల స్థానం ఎంతో ఉన్నతమైందని, దేశానికి వారే వెన్నెముకతో సమానమని, వారిని సత్కరించుకోవడం మహత్ భాగ్యమని పేర్కొన్నారు. సమాజంలో అటు రైతు, ఇటు సైనికుడు ఎంతో ఉన్నతమైన స్థానాన్ని కలిగి ఉన్నారని, వారు లేనిదే మనం లేమని, సమాజంలో ప్రతి ఒక్కరు వారి ఔన్నత్యాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి రవికిరణ్, కటకం సత్యేంద్రకుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ప్రతినిధులు కండె రమేష్, అర్వపల్లి రాధాకృష్ణ, చిదిరాల లింగయ్య, పల్లెర్ల చంద్రశేఖర్, ఎలుగూరి మధుబాబు, జొన్నల ఉపేంద్రనాథ్, ఓరుగంటి పవన్ కుమార్, కటకం సుమన్, కటకం పెద్దసత్యనారాయణ, చిన్నసత్యనారాయణ, కటకం ప్రసాదరావు, డోకుపర్తి అంజయ్య, గ్రంథసిరి నరేందర్ పాల్గొన్నారు.

## నేడు కల్లు మెమోరియల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్

### ఫైనల్ చేరిన టేకులపల్లి టైగ, న్యూ స్టార్ 11 టీమ్స్




**టేకులపల్లి, జనవరి 15, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లు మెమోరియల్ కప్ 2025 కొత్త తండా పంచాయతీ లోని న్యూ స్టార్ 11యూత్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో బుధవారం సెమీ ఫైనల్లో మ్యాచ్ వెంకట్యతండా, టేకులపల్లి టైగర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ నువ్వా నేనా అన్నట్టుగా జరిగిన మ్యాచ్లో టేకులపల్లి టైగర్స్ విజేతలుగా నిలిచారు. ఈ మ్యాచ్లో బౌలింగ్ లోను, బ్యాటింగ్ లోను ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన టైసన్ కు పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందజేశారు. నేడు జరిగేటువంటి ఫైనల్ లో టేకులపల్లి టైగర్స్, న్యూ స్టార్ 11 టీమ్లా మధ్య ఫైనల్ మ్యాచ్ తో ఈ టోర్నమెంట్ ముగుస్తుంది. ఈ మ్యాచ్లో విజేతలకు మొదటి బహుమతి 25000 రూపాయలు, రన్నర్ కు రెండవ బహుమతి 15000 రూపాయలను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని కల్లు మెమోరియల్ మేనేజ్మెంట్ కుమార్, వెంకటేష్, హనుమంతు, వంశీ, రాజా తెలిపారు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం



**టేకులపల్లి, జనవరి 15, ప్రజాజ్యోతి:**

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేయడంలో అనేక కొర్రీలు పెడుతుందని ఆరోపించారు. రైతు భరోసా 14000గా ప్రకటించి 12000 ఇస్తామని కాలాన్ని పొడిగిస్తుందని ఆరోపించారు. మహిళలకు 2500 ఇస్తామని వితంతువులకు, వికలాంగులకు 4వేల రూపాయలు పింఛను ఇస్తామని ఏ ఒక్క దానిని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్నప్పటికిని హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని వారు ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలుకై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య హర్జా, ధరావత్ వెంకన్న, ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, మేకల వినోద్, పూనెం సమ్మయ్య, బానోతు వెంకట్రాం, పులసం రుక్కమ్మ, కోడం రవి, ఐఎఫ్టియు నాయకుల డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్ సేఫ్టీ నియమాలు పాటించాలి - ఎంవీఐ వెంకటపుల్లయ్య



**భద్రాచలం, జనవరి 15 ప్రజాజ్యోతి:**

ప్రతి వాహనదారుడు రహదారి భద్రతా నియమాలు పాటించాలని భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. బుధవారం రవాణాశాఖ యూనిట్ కార్యాలయంలో లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ నిమిత్తం వచ్చిన వాహనదారులకు ఆయన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్, ఓవర్ లోడ్ వెళ్లవద్దని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద సూచనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారులు వాహనపత్రాలన్నీ కలిగి ఉండాలని, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వాహనదారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పాల్గొన్నారు.

## క్రికెట్ ట్రోఫీలను అందించిన నేస్తం ట్రస్ట్



**బూర్గంపాడు, జనవరి 16 ప్రజా జ్యోతి:**

మండలంలోని మోరంపల్లి బంజర్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీజన్–3 క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన వారికి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ట్రోఫీలను అందజేశారు. ఈ సీజన్ విన్నర్స్ గా పీస్ బ్రదర్ సిక్సర్స్, రన్నర్స్ గా పవర్ ఫేసర్ సిక్సర్స్ నిలిచారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్స్మెన్ బొబ్బల వెంకట రామిరెడ్డి (పీస్ బ్రదర్ సిక్సర్స్), బెస్ట్ బౌలర్ గా అల్లు శ్రావణ్ (పవర్ ఫేసర్ సిక్సర్స్) లకు దక్కింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండా రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశబ్దాలు క్రితం యువత మైదానంలో ఆటలు ఆడుతూ మానసికంగా, శారీరకంగా దృఢంగా వుండేవారని ప్రస్తుతం సెల్ ఫోన్ కు బానిసలు అవుతున్నారని అన్నారు. ఇలాంటి క్రికెట్ టోర్నీలను నిర్వహించడం వలన సెల్ ఫోన్ లు వదిలి మైదానంలోకి వచ్చి ఆటలకు ఆకర్షితులు అవుతారనే ఉద్దేశ్యంతో నేస్తం ట్రస్ట్ తరుపున ఈ ట్రోఫీలను అందించినట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా క్రీడలకు సహాయ సహకారాలు అందించామని భవిష్యత్ లో కూడా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండా రెడ్డి, కైపు మహేశ్వర రెడ్డి, కైపు ఆదినారాయణ రెడ్డి, కామిరెడ్డి వెంకట రామిరెడ్డి, డి బాల నారాయణ రెడ్డి, టోర్నీ నిర్వాహకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం, జనవరి 15 ప్రజాజ్యోతి:**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# ఇళ్ళముందు రంగవల్లులు.....

# ఆకాశంలో పతంగులు

### సంక్రాంతి పండుగను ఆనందంగా ఆస్వాదించిన ప్రజలు

**అశ్వారావుపేట, జనవరి 15, (ప్రజాజ్యోతి):**

అచ్చనైన తెలుగుదనానికి ప్రతీకగా నిలిచే పండుగ సంక్రాంతి. సంక్రాంతి పండుగ అనగానే మనకందరికీ గుర్తొచ్చేవి ముత్యాల ముగ్గులు, ముంగిట గొబ్బిళ్లు, హరిదాసుల పాటలు, బసవన్నల ఆటలు, ప్రతి ఇంట్లోనూ చేసే పిండి వంటలు, సందడి చేసే బంధువులు. అటువంటి సంక్రాంతి పండుగ పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ళముందు రంగురంగుల రంగవల్లులతో మహిళలు, ఆకాశంలో పతంగులతో చిన్నారులు సంక్రాంతి పండుగను ఆనందంగా ఆస్వాదించారు. తెల్లవారుజామునుండే మహిళలు తమ ముంగిళ్లను రంగురంగుల రంగవల్లులతో తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో అలంకరించారు. పిల్లలు ఆకాశంలో పతంగులు ఎగిరేసి ఆనందంగా గడి



పారు. పండుగ సందర్భంగా హరిదాసుల కీర్తనలు, బసవన్నల ఆటలు, జంగమ దేవరల విన్యాసాలు సంక్రాంతి సందడికి ప్రత్యేకంగా నిలిచాయి



## సంక్రాంతి సందర్భంగా భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఎస్పీ లను కలసి శుభాకాంక్షలు తెలిపిన-కొత్వాల



**పాల్వంచ, జనవరి 15 (ప్రజా జ్యోతి):**



సంక్రాంతి పర్వదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్, అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ లను, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి వారికి బొకే ఇచ్చి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, ఉండేటి దనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాటోత్ హుస్సేన్ ను కలిసిన హతిరామ్ నాయక్



**టేకులపల్లి, జనవరి 15, ప్రజాజ్యోతి:**

జాతీయ ఎస్సి ఎస్టి కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హాథిరామ్ నాయక్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించిన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన ఉపాధ్యాయ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పోడు పట్టాలు లేని గిరిజనులకు పోడు పట్టాలు మంజూరు అయ్యేలా చూడాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రం హాథిరామ్ అందజేశారు. దింతో జాతీయ ఎస్సి ఎస్టి కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. హరిజన, గిరిజనుల సమస్యల పరిస్కారానికై జాతీయ సైట్ లో అప్లోడ్ చేస్తే సత్వరమే పరిస్కారం చేస్తామని తెలిపారని హాథిరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి టేకులపల్లి మండల అధ్యక్షులు తెజవత్ శంభు, జిల్లా నాయకులు దారావత్ బాలాజీ నాయక్, గిరిజన సంఘం నాయకులు లింబీయ నాయక్, లాలు నాయక్, హరియా నాయక్, బాల తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ ఫైనల్ కి చేరిన యూసుఫ్ కప్

**బూర్గంపాడు, జనవరి 13 ప్రజాజ్యోతి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో గత 17 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లు క్వార్టర్ ఫైనల్ చేరాయి. గురువారం నాడు 4 క్వార్టర్ ఫైనల్స్ మ్యాచులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం రోజున మొదటి ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచులో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఫరీద్ 11 కొత్తగూడెం జట్టు 10 ఓవర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది 113 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ఆర్కే లెవెన్ మణుగూరు జట్టు 10 ఓవర్ లలో 60 పరుగులు చేసి ఓటమి చవిచూసింది. బ్యాటింగ్ లో 18 పరుగులు చేసి బౌలింగ్ లో 2 వికెట్లు తీసిన ఫరీద్ ఎలేవన్ కొత్తగూడెం ఆటగాడు వంశీ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నాడు. రెండవ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసినటువంటి హరి డ్రై హాట్ కోర్ ఫ్యాన్స్ పాల్వంచ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు గాను 7 వికెట్ల నష్టానికి 61 భారీ పరుగులు చేసింది. 62 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన న్యూ స్టార్ అశ్వారావుపేట జట్టు చేజింగ్ లో 6.3 ఓవర్లలో 63 పరుగులు చేసి విజయం సాధించింది. బౌలింగ్ లో 2 కీలకమైన వికెట్లు తీసిన అశ్వారావుపేట ప్లేయర్ సుబ్బు మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. మూడవ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన పండు స్ట్రైకర్స్ కొత్తగూడెం జట్టు నిర్ణీత ఓవర్ గాను ఐదు వికెట్లు నష్టపోయి 91 పరుగులు చేసింది 92 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన బ్లూ క్యాప్స్ భద్రాచలం జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 72 పరుగులు చేసి ఓటమి చెందింది. బ్యాటింగ్లో పది పరుగులు చేసి నాటౌట్ గా నిలిచి బౌలింగ్లో మూడు వికెట్లు తీసిన పండు స్ట్రైకర్స్ ప్లేయర్ నజీర్ మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. నాల్గవ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు గాను 7 వికెట్లు నష్టపోయి 75 పరుగులు చేసింది 76 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన జగన్నాధపురం 9.5 ఓవర్లలో 48 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యి ఓటమి చెందింది. రెండు ఓవర్లు వేసి మూడు వికెట్లు తీసి అంతర్జామీ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నాడు.